

దర్శనాలు నిలివివేయడంతో సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తున్న భక్తులు

పోలీసులు లాఠీచార్జి చేయడంతో ఆందోళనకు దిగిన భక్తులు

సమ్మక్క భక్తులపై లాఠీ

- సీఎం దర్శనానికి రావడంతో గంటసేపు క్యూలైన్ నిలిపివేత
- సహనం కోల్పోయిన భక్తులు
- రోడ్డుపైకి వచ్చి భారీ ఆందోళన
- సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు
- భక్తులపైకి రెచ్చిపోయిన పోలీసులు

అమ్మవార్లను దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

ములుగు, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ)/ ఏటూరునాగారం: మేడారం సమ్మక్క, సారలమ్మ భక్తులపై పోలీసులు లాఠీ ఝులిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అమ్మవార్ల దర్శనానికి రాగా, కొన్ని గంటలపాటు క్యూలైన్లను నిలిపేయడంతో భక్తులు సహనం కోల్పోయారు. రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వారిపై లాఠీచార్జి చేశారు. తోపులాటలో పలువురు భక్తుల దుస్తులు చినిగిపోయాయి. దీంతో ఆగ్రహం కట్టలు తెంచుకొన్న పలువురు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేశారు. రేవంత్‌రెడ్డి దర్శనానికి వెళ్తున్న సందర్భంలోనే 'సీఎం డౌన్‌డౌన్' అంటూ నినదించారు.

వీఐపీ భక్తుల గరంగరం

సీఎం రాక సందర్భంగా వీఐపీ, సామాన్య క్యూలైన్లలో గంటల తరబడి దర్శనాలు నిలిపివేశారు. వీఐపీ పాస్‌లు ఉన్న భక్తులు కూడా నలుదిక్కుల నుంచి దర్శనం కోసం వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, భక్తుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. గంటల తరబడి వేచి ఉన్న భక్తులు దర్శనం కోసం తమకు ప్రత్యేక పాస్‌లు ఎందుకు ఇచ్చారంటూ విరుచుకుపడ్డారు. లోనికి వెళ్లకుండా అడ్డుకోవడం ఏమిటని, ఎవరో వస్తున్నారని తమను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని పోలీసులను నిలదీశారు. ఈ క్రమంలో సహనం కోల్పోయిన కొందరు పోలీసులు భక్తులపై దాడి చేశారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని భక్తులు అనడంతో అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు 'డీజీపీకి, సీఎంలకు చెబుతావా? నంబర్ కావాలా' అంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. దీంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శాపనార్థాలు పెట్టారు. పోలీసులు మరింత రెచ్చిపోయి భక్తులను చితకబాదారు. భక్తులు మరింత ఆవేశానికి లోనై పోలీసులు, ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్, సీతక్క డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాగా, సీఎం వెళ్లిపోగానే పోలీసులు చేతులెత్తేయడంతో మేడారంలో ట్రాఫిక్ అదుపుతప్పింది. తిరుగు ప్రయాణంలో భాగంగా మేడారం నుంచి తాడ్వాయి వరకు ఆర్టీసీ బస్సులు, వీఐపీ వాహనాలు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయాయి. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

హిజ్రాలపైనా పోలీసుల దాడి

సమ్మక్క దర్శనానికి వెళ్తున్న హిజ్రాలకు, పోలీసులకు మధ్య గురువారం రాత్రి ఘర్షణ చోటు చేసుకొన్నది. సమ్మక్క తల్లి గద్దెపైకి వచ్చిన తర్వాత హిజ్రాలు మొక్కులు చెల్లించేందుకు వీఐపీ మార్గం ద్వారా వెళ్లే క్రమంలో బొడ్రాయి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, హిజ్రాల మధ్య గొడవ జరిగింది. హిజ్రాలు తీసుకుపోతున్న మొక్కులు కింద పడిపోయాయి. దీంతో కోపోద్రిక్తులైన హిజ్రాలు నిలదీయడంతో పోలీసులు వారిపై దాడి చేశారు. కొంతసేపు రోడ్డంతా యుద్ధ వాతావరణం నెలకొన్నది. సుమారు పది మంది వరకు గాయపడ్డారు. ముగ్గురికి తీవ్ర రక్తస్రావం కావడంతో అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించి, ప్రాథమిక చికిత్స అందించారు. తర్వాత పోలీసు ఉన్నతాధికారులు అక్కడకు చేరుకొని శాంతింపజేశారు.

తివాచీగా తల్లుల చీరెలు

మేడారం మహాజాతర సందర్భంగా వనదేవతలను దర్శించుకొనేందుకు శుక్రవారం పలువురు వీఐపీలు విచ్చేశారు. గద్దెలపైకి వీఐపీలు చేరుకొనే సమయంలో వారి కాళ్లకు బెల్లం, పసుపు, కుంకుమ అంటకూడదనే ఉద్దేశంతో దేవాదాయ శాఖ అధికారులు తల్లులకు భక్తులు కానుకలుగా సమర్పించిన చీరెలను తివాచీల్లాగా పరిచారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అమ్మవార్ల గద్దెలకు చీరెలను చుడుతారు. వీటికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. కాగా, దేవాదాయ శాఖ అధికారులు తల్లులకు సమర్పించిన చీరెలను తివాచీగా పర్చడం తీవ్ర చర్చనీయాంశమైంది. వీఐపీలకోసం పవిత్రమైన అమ్మవార్ల చీరెలను అగౌరవ పరుస్తారా? అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

27న మరో రెండు హామీలు

మొదటిపేజీ తరువాయి...

మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల ఆశీర్వాదంతోనే తాను సీఎం అయ్యానని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లోని రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఒక్కో కుటుంబానికి రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకాలను 27న ప్రారంభిస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలుచేస్తామని, త్వరలో రూ.2 లక్షల రుణమాఫీ కూడా చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని పేర్కొన్నారు. మార్చి 2వ తేదీన మరో 6 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని తెలిపారు. యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు 10 స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. త్వరలో ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను నియమిస్తామని చెప్పారు. పది సీట్లు బీజేపీకి, ఏడు సీట్లు కేసీఆర్‌కు అని మాట్లాడుకొని పార్లమెంట్ ఎన్నికలకు రాబోతున్నారని విమర్శించారు. రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి

దక్షిణ భారతదేశ కుంభమేళ వంటి సమ్మక్క-సారలమ్మ జాతరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా కల్పించాలని సీఎం డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మేడారానికి జాతీయ హోదా కుదరదని అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణకు అనుమతించిన తర్వాత బీజేపీ నాయకులు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటివారంలో వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. మేడారం జాతరను 1996లోనే రాష్ట్రపండుగగా గుర్తించగా, సీతక్క కృషితోనే మేడారానికి రాష్ట్ర పండుగ హోదా వచ్చిందని సీఎం చెప్పడం గమనార్హం. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మేడారం జనసంద్రం

- కోటిన్నర దాటిన మొక్కులు
- శుక్రవారం లక్షలాది మందికి దర్శనం
- సమ్మక్క, సారలమ్మ నామస్మరణతో మార్మోగిన మేడారం పరిసరాలు
- వనదేవతలను దర్శించుకొన్న సీఎం, గవర్నర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- తిరుగు ప్రయాణమైన భక్తులు

వనదేవతల గద్దెల వద్ద మొక్కుకుంటున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

ములుగు, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): సమ్మక్క, సారలమ్మ నామస్మరణతో మేడారం ఉప్పొంగింది. సమ్మక్క కో.. సారక్క కో అంటూ గద్దెల ప్రాంగణం మార్మోగింది. శివసత్తుల పూనకాలతో వనం దద్దరిల్లింది. చీర, సారె, నిలువెత్తు బంగారం(బెల్లం), ఎదుర్కోళ్లు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు.. తీరొక్క రూపాల్లో భక్తులు అమ్మవార్లకు మనసారా మొక్కులు చెల్లించుకొన్నారు. శుక్రవారం ఒక్కరోజే సుమారు 60 లక్షల మంది మొక్కులు చెల్లించుకోగా ఇప్పటివరకు ఈ సంఖ్య కోటిన్నర చేరినట్టు అధికారులు అంచనా వేశారు. అమ్మల ప్రసాదం(బెల్లం) కోసం భక్తులు పోటీపడ్డారు. పసుపు, కుంకుమ కోసం పరితపించారు. పవిత్ర మాఘశుద్ధ పౌర్ణమి (సమ్మక్కల పున్నం) రోజున వన దేవుళ్లు.. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరడంతో దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. శుక్రవారం ఉదయం నుంచే క్యూలైన్లు, గద్దెల పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

అంచనాకు మించి భక్తజనం

ఈ సారి జాతరకు కోటి 20 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. అయితే జాతర ముగిసేందుకు శనివారం వరకు సమయం ఉండగా.. శుక్రవారం నాటికి దర్శనం చేసుకొన్న భక్తుల సంఖ్య కోటి 50 లక్షలకు చేరింది. ముఖ్యంగా సమ్మక్క, సారలమ్మలిద్దరూ గద్దెలపై కొలువై ఉండటంతో శుక్రవారం దర్శనం చేసుకొనేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అధికారిక లెక్కల ప్రకారమే శుక్రవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 60 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. అంతకుముందు గురువారం వరకు ముందస్తు మొక్కులతో కలిసి 90 లక్షల మంది భక్తులు మొక్కులు చెల్లించుకొన్నారు. దానితో ఇప్పటి వరకు కోటి 50 లక్షల మంది మేడారం వచ్చి వనదేవతలను దర్శించుకున్నట్టయింది. జాతర చివరి రోజైన శనివారం కూడా ఇదే పరిస్థితి కొనసాగనున్నది. మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన గిరిజనులు సంప్రదాయ పద్ధతుల్లో డప్పుల మోతలు, బాకాలు, బూరలనాదాలతో వచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొన్నారు. శనివారం దేవతల వనప్రవేశంతో మహాజాతర ముగియనున్నది. ఆ లోపే మొక్కులు చెల్లించుకొనేందుకు భక్తులు తరలివస్తున్నారు. జాతర ఆరంభమైన బుధవారం నుంచి శుక్రవారం వరకు జంపన్న వాగులో జనప్రవాహం కొనసాగింది.

తల్లుల దీవెనలు పొందిన గవర్నర్, సీఎం

మేడారంలో గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మను శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకొన్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి అర్జున్ ముండా, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు సైతం అమ్మవార్లను దర్శించుకొని తమ ఎత్తు బెల్లం బుట్టలను తల్లులకు సమర్పించారు.

నేడు జనదేవతల వనప్రవేశం

భక్తకోటిని దీవించి, ఆశీర్వదించిన సమ్మక్క శనివారం సాయంత్రం తిరిగి వన ప్రవేశం చేస్తుంది. సారలమ్మ కన్నెపల్లికి వెళ్లిపోతుంది. పగిడిద్దరాజు పూనుగుండ్లకు, గోవిందరాజులు కొండాయికి అదే సమయంలో వెళ్లిపోనున్నారు. ఆదివాసీ గిరిజన సంప్రదాయాల ప్రకారం వడ్డెలు గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లులను ఎక్కడి నుంచి తోడ్కొని వస్తారో తిరిగి అక్కడికే సాగనంపుతారు. ఈ తంతును వనప్రవేశంగా పిలుచుకొనే ఆచారం కొనసాగుతూ వస్తున్నది. వనదేవతలు జనప్రవేశం చేసి రెండు రోజులు భక్తులకు దర్శనమిచ్చి తిరిగి వనప్రవేశం చేయడంతో రెండేండ్ల మహాజాతర పరిసమాప్తి అవుతుంది.

'సెస్'ను ఎన్‌పీడీసీఎల్‌లో కలపండి!

- సిరిసిల్ల సెస్‌పై ప్రభుత్వానికి ఈఆర్‌సీ సిఫారసు
- 94.88 కోట్ల ఆదాయం కోల్పోయినట్టు గుర్తింపు
- ప్రత్యేక ఆడిట్ చేయించిన ఈఆర్‌సీ

హైదరాబాద్, ఫిబ్రవరి 23(నమస్తే తెలంగాణ): సిరిసిల్ల సహకార విద్యుత్తు పంపిణీ సంస్థ (సెస్)ను వెంటనే ఉత్తర మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్)లో సెస్‌ను విలీనం చేయాలని రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (టీఎస్‌ఈఆర్‌సీ) రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అంతర్గత ఆడిట్‌లో వెల్లడైన సమాచారం ప్రకారం 2014 నుంచి 2022 వరకు కోల్పోయిన ఆదాయం సుమారు రూ.94.88 కోట్లు ఉంటుందని ఈఆర్‌సీ తన నివేదికలో పేర్కొన్నది. ఈఆర్‌సీ స్వతంత్రంగా సెస్ కార్యకలాపాలు, లావాదేవీలపై ఆడిట్ నిర్వహించింది. విద్యుత్తు సంస్థల ఆడిటింగ్‌లో అనుభవం, నైపుణ్యం ఉన్న నాగభైరవ అండ్ అసోసియేట్స్‌తో ఆడిటింగ్ చేయించింది. సెస్ పరిపాలనా కార్యాలయం, వేములవాడ, తంగళ్లపల్లి, గంభీర్‌రావుపేట ల్లోని ఈఆర్‌వో కార్యాలయాల పరిధిలో 2019-20 నుంచి 2021-22 వరకు ఆడిట్ నిర్వహించారు. సెస్ స్టోర్‌కు సంబంధించి 2020 ఏప్రిల్‌కు ముందు రికార్డులు లేవని తేలినట్టు నివేదికలో పేర్కొన్నారు.

రూ. 94.88 కోట్ల ఆదాయం కోల్పోయిన సెస్

2014 నుంచి 2022 వరకు మొత్తం రూ.94.88 కోట్లకుపైగా ఆదాయాన్ని సెస్ కోల్పోయినట్టు ఆడిట్‌లో గుర్తించారు. ఇందులో ప్రధానంగా క్యాటగిరీ 2 కింద బిల్లింగ్ చేయాల్సిన వినియోగదారులకు క్యాటగిరీ 3 కింద బిల్లింగ్ చేయడం వల్ల 3.41 కోట్లు, విద్యుత్తు కనెక్షన్లను కలిపివేయడం వల్ల 22.16 కోట్లు, హైటెన్షన్ కనెక్షన్లలో టెన్షన్ (ఎల్టీ) కింద బిల్లులు చేయడం వల్ల 23.77 కోట్లు, క్యాటగిరీ 6లోని కనెక్షన్లను జీరో రీడింగ్‌గా చూపడం వల్ల 3.12 కోట్లు, మీటర్లు స్టక్‌అప్ అయిన కేసుల్లో18.83 కోట్లు, పవర్ లూమ్స్ కోర్టు కేసుల వల్ల 18.84 కోట్లు.. ఇలా మొత్తం 94,88,71,851 ఆదాయాన్ని నష్టపోయినట్టు గుర్తించారు. సెస్ స్టోర్‌ను ఇన్సూరెన్స్ చేయక 2018-19లో వచ్చిన వరదలతో తీవ్ర నష్టం వాటిల్లినట్టు తేల్చారు.

ICFRE - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ
(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ & ఎడ్యుకేషన్)
(పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం క్రింద పని చేస్తున్న ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ)
దూలపల్లి, కొంపల్లి S.O., హైదరాబాద్-500 100. ఫోన్: 040-66309500.
ఫ్యాక్స్: 040-66309521. ఇ-మెయిల్: director_ifb@icfre.org, వెబ్‌సైట్: http://ifb.icfre.gov.in

No.1-241/IFB/AICRP-JRF/JPF/PA/FA/2023-24/1098 తేదీ: 22 ఫిబ్రవరి, 2024

వాక్-ఇన్-ఇంటర్వ్యూ

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ (IFB), దూలపల్లి, కొంపల్లి (S.O), హైదరాబాద్-500 100లో దిగువ రీసెర్చ్ ప్రాజెక్ట్స్‌లో పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన మరియు ప్రాజెక్ట్ కాలవ్యవధితో కో-టెర్మినస్ లేదా ICFRE ప్రమాణాల ప్రకారం అర్హత కాలవ్యవధి పూర్తయ్యేంతవరకు ప్రాజెక్ట్ అసిస్టెంట్స్ (PA) పొజిషన్స్ కొరకు 11 మార్చి, 2024న ఉ॥ 10.00 గం. నుండి మ॥ 12.00 గం. వరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. ఆసక్తిగల మరియు అర్హతగల అభ్యర్థులు దిగువ పొజిషన్స్ కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూకి హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు:
వాక్-ఇన్-ఇంటర్వ్యూ షెడ్యూల్ దిగువ వివరించబడినది:-

క్ర. సం.	పొజిషన్ పేరు	పోస్టుల సంఖ్య	ఇంటర్వ్యూ తేది
1.	ప్రాజెక్ట్ అసిస్టెంట్	01	11.03.2024

సం/- డైరెక్టర్

భారత ప్రభుత్వం
ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్
O/o సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, కేంద్రీయ సదన్, IIవ బ్లాక్, IIIవ అంతస్తు, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500001 (TS), ఫోన్ నం. 040-24658124, 040-24651012

ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన

దిగువ పనుల కొరకు CPWD/రాష్ట్ర ప్రభుత్వ PWD/రైల్వేలు/MES/ ASIతో నమోదైన కంపెనీ/ సంస్థ/ ఏజెన్సీ/ కాంట్రాక్టర్ నుండి సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున ఆన్‌లైన్ విధానం లో "ఓపెన్ ఇ-టెండర్లు" కోరుచున్నారు.

క్ర. సం.	పని పేరు	అంచనా మొత్తం	బయానా మొత్తం	బిడ్ దాఖలుకు చివరి తేది
1	MC - తెలంగాణ, హనుమకొండ, వేయి స్తంభాల దేవాలయం చుట్టూ గార్డెన్ అభివృద్ధి-2023-24- పని నిర్వహణ. టెండరు ఐడి: 2024_ASI_795760_2	రూ. 42,55,791/-	రూ. 1,06,395/-	06-03-2024; 11:00 గంటలు

టెండర్ యొక్క మరింత సమాచారం/సవివరమైన సమాచారం కొరకు https://eprocure.gov.in /eprocure/app మరియు www.asi.nic.inను దర్శించండి. పై ప్రకటనకు ఏదేని సవరణ/అనుబంధం జారీ చేయబడినచో అది https://eprocure.gov.in/eprocure/appలో మాత్రమే ప్రచురించబడును.
సం/- సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ASI, హైదరాబాద్ సర్కిల్

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format-C2

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

*Name of Election : **BIENNIAL ELECTION TO THE COUNCIL OF STATES-2024 (BY THE ELECTED MEMBERS OF TELANGANA LEGISLATIVE ASSEMBLY)**

Name of State/UT : **Telangana**

1	2	3	4		5		
Sl. No.	Name of Constituency	Name of candidate	(A)Pending Criminal Cases		(B)Details about cases of conviction for criminal offences		
			Name of Court, Case No. & status of the cases (s)	Sections of the Acts concerned & brief description of offence (s)	Name of Court & date (s) of orders(s)	Description of offence (s) & Punishment imposed	Maximum Punishment Imposed
1	BY THE ELECTED MEMBERS OF TELANGANA LEGISLATIVE ASSEMBLY	RAVI CHANDRA VADDIRAJU	FIR No: 523/2018, dated:17.12.2018Subedari Police Station, Warangal Commissionerate VI Addl.Junior Civil Judge Warangal CC No:158 of 2019	U/Sec.188,171-E, IPC, 127 (A) RPA An Allegation of Election Code Violation	-NA-	-NA-	-NA-
			FIR No: 307/2018, dated:16.03.2019 Metwada Police Station, Warangal Commissionerate VI Addl. Junior Civil Judge Warangal CC No: 5954/22	U/Sec. 171-E, 188,IPC 123(1)RPA An Allegation of Election Code Violation			
			FIR No: 516/2018, dated:23.06.2023, Jangoan Police Station, Jangaon I-Prl.Junior Civil Judge, Jangaon CCNo:762/2023	U/Sec.171(B)(E), 468, 471, 420, 120(b)IPC An Allegation of Election Code Violation			
			FIR No: 411/2018, dated:24.01.2019 Intezargunj Police Station Warangal Commissionerate I-Addl.Jr.Civil Judge-cum-I-Addl Judicial Magistrate of first Class, Warangal CC No: 134/19	U/Sec.143,149, 188,290,341 IPC An allegation of Election code Violation			
			FIR No: 473/2018, dated:27.12.2018, Mills Colony, Police Station Warangal Commissionerate I-Addl.Jr.Civil Judge-cum-I-Addl Judicial Magistrate of first Class, Warangal CC No: 3289/2018	Sec.188 IPC An allegation of Election code Violation			
			FIR No: 137/2021, dated:02.05.2022 Madikonda Police station, Warangal Commissionerate III-Addl. Jr. Civil Judge, Warangal CC No: 1216/2022	Sec.304A,IPC 180,181(MV ACT) An allegation of Allowing Unauthorized person to drive vehicle			

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of constituency.

Sd/- Signature of the Officer bearer of the Political Party
Name and Designation: SOMA BHARATH KUMAR
General Secretary
BHARAT RASHTRA SAMITHI